నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 23 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 23, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12




మడి తడవక.. పంట చేతికి రాక అప్పుల పాలైనం..
గెట్టు తగాదాలతో ఆగమాగమైనం..
భూమిని కాపాడుకునేందుకు రక్తం చిందించినం..
తెలంగాణ వచ్చినంకనే కరెంట్ కష్టాలు తీరినయ్..
'ధరణి'తోనే మా భూములు భద్రంగా ఉన్నయ్..
కాంగ్రెసోళ్లపై అన్నదాతల ఫైర్..

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు ఇస్తున్న విద్యుత్‌పై కాంగ్రెసోళ్లు అర్థంపర్థం లేని వ్యాఖ్యలు చేయడంపై జిల్లా రైతాంగం మండిపడుతున్నది. మేము అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇస్తాం.. 10హెచ్‌పీ మోటర్లు కొనుక్కొని పంటలు పండించుకోవచ్చని ఉచిత సలహా ఇవ్వడంపై ఆగ్రహించింది. సీఎం కేసీఆర్ ఇస్తున్న ఉచిత విద్యుత్‌తో రంది లేకుండా రెండు పంటలు పండించుకుంటుంటే.. కాంగ్రెస్ నాయకులు రైతులపై కక్షసాధింపు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ధరణి పోర్టల్ తో రైతుల భూములు మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతుంటే.. కన్నుకుట్టిన కాంగ్రెసోళ్లు దాని స్థానంలో భూమాత పోర్టల్‌ను తెచ్చి కౌలుదారుల కాలం పెడతామని చెప్పడం మమ్ముల్ని ముంచేందుకు చేసే కుట్రే అంటున్నారు. కాంగ్రెసోళ్లను ఎప్పటికీ నమ్మేది లేదని, రైతుల పక్షాన నిలిచిన సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని, మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారు.

- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)

మధ్య పేజీలో..

# కాంగ్రెస్ వస్తే తెల్లార్లు జాగారం

## నాడు ఏడు గంటల కరెంట్‌తో ముప్పతిప్పలు పడ్డం..



### ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా

## నా గెలుపును ఆపలేరు

- రూ.3 వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా
- బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నన్ను గెలిపిస్తాయి..
- ఏజెన్సీకి మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ తీసుకొచ్చా..
- టూరిస్టులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు..
- 'నమస్తే'తో బీఆర్ఎస్ కొత్తగూడెం అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

2

## పల్లెల రూపురేఖలు మార్చాం

- మారుమూల గ్రామాల్లోనూ అంతర్గత రహదారులు నిర్మించాం
- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని రుజువుచేశాం
- అశ్వాపురం మండల పర్యటనలో బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

వివరాలు 12లో..



కూరపాటి చలపతిరావుకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

## వినాయకపురాన్ని మండలం చేస్తాం

- 18 పంచాయతీల కూడలిని మరింతగా తీర్చిదిద్దుతాం
- అశ్వారావుపేట పర్యటనలో బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా

వివరాలు 12లో..



రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

## మళ్లీ గెలిస్తే మరింత అభివృద్ధి

12

- దుర్భరంగా ఉన్న ఖమ్మాన్ని ఇప్పటికే సుందరంగా తీర్చిదిద్దా..
- మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమొస్తే రూ.30 వేల కోట్లు తెస్తా..
- వన్‌టౌన్ చాలా ముఖ్యమైంది.. అందుకే దీన్ని ముస్తాబు చేశా..
- డివిజన్ల పర్యటన, రోడ్‌షోలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్